Viswabharathi wisewoods

**Subject: TELUGU** **CLASS : X**

## అమరావతి (గద్యభాగం)

1. రాజధానీ నగరమంటే ఏమిటి? రాజధానీ నగరానికి, మాములు నగరాలకు గల తేడా ఊహించి రాయండి.

జ. 1. రాష్ట్రపరిపాలనకు కావలసిన యంత్రాంగం అంతా ఉండే నగరాన్ని రాజధానీ నగరం అంటారు.

2. ముఖ్యమంత్రి, ఇతరమంత్రులు ముఖ్యమైన ఉన్నతాధికారులు అంతా ఇక్కడే ఉంటారు. ఇతర నగరాల్లో జిల్లా స్థాయి ప్రతినిధులు, అధికారులు ఉంటారు.

3. రాజధానీనగరంలో జనాభా ఎక్కువ మామూలు నగరాల్లో తక్కువ.

4. ఇది అంతర్జాతీయనగరంగా అభివృద్ధిచెందే అవకాశం ఉంది మామూలునగరం జాతీయనగరంగా అభివృద్ధి చెందే అవకాశం కలదు.

2. వివిధ పరిపాలకుల ఆశయాలు, వాళ్ళ సంస్కృతీ సంప్రదాయాలు అమరావతి మీద ఎలా ప్రభావం చూపాయి

జ. 1. అమరావతిని పరిపాలించిన తొలి తెలుగు రాజులు శాతవాహనులు. క్రీ.శ. 220 వరకు వీరు అమరావతిని పాలించారు

2. తరువాత విష్ణుకుండినులు, ఇక్ష్వాకులు, పల్లవులు మొదలైన రాజ వంశాలు పరిపాలించాయి.

3. ఆయారాజుల పరిపాలనా విధానాలు, ఆచారాలు, మతసంస్కృతులు అమరావతిపై ప్రభావాన్ని చూపాయి.

4. ఇక్కడ బౌద్ధ, జైన, శైవ, వైష్ణవ, ముస్లిం క్రైస్తవ మత సంప్రదాయాలు సంస్కృతులు అమరావతిలో కనిపిస్తాయి.

3. ఆచార్య నాగార్జునుని స్వభావాన్ని విశ్లేషించండి.

జ. 1. ఆచార్య నాగార్జునుడు ఒక బౌద్ధమతాచార్యుడు.

2. ఈయన యజ్ఞశ్రీశాతకర్ణికి సమకాలికుడు.

3. శాతవాహనుల కులగురువు.

4. నందికొండ, ధరణికోట బౌద్ధారామాల్లో నివసించేవాడు.

5. శ్రీపర్వత విద్యాపీఠాన్ని స్థాపించాడు.

4. అమరావతిలోని శిల్పాల గొప్పతనమేమిటి

జ. 1. శరీరధర్మశాస్త్రం ఆధారంగా అమరావతిశిల్పాలు చెక్కబడ్డాయి.

2. చిత్రకళలో సాధ్యమైన హావభావాలు అమరావతి శిల్పాలలో కనిపిస్తాయి.

3. ఆనందం, కోపం, విషాదం, ప్రేమ, వీరత్వం వంటిభావాలు కనిపిస్తాయి.

4. ప్రపంచ శిల్పాలన్నింటిలోకి అమరావతి శిల్పాలే గొప్పవని ఫెర్గుసన్ రుజువులతో నిరూపించాడు.

5. అజంతా, ఎల్లోరా శిల్పాలు కూడా అమరావతి శైలిలోనే ఉన్నాయి.

## దీర్ఘసమాధానప్రశ్నలు

1. అమరావతి సాంస్కృతిక వైభవాన్ని వివరించండి.

జ. 1. అమరావతిని పరిపాలించిన తొలి తెలుగురాజులు శాతవాహనులు.

2. తరువాతకాలంలో వివిధ రాజవంశాలు పరిపాలించాయి.

3. ఆయారాజుల పరిపాలనా విధానాలు, ఆచారాలు, అలవాట్లు మత సంస్కృతులు అమరావతి మీద ప్రభావాన్ని చూపాయి.

4. అందువల్లనే ఆంధ్రప్రదేశ్‌కి సాంస్కృతిక రాజధాని అమరావతి అయ్యింది.

5. క్రీ.పూ. 5వ శతాబ్దంలో గౌతమ బుద్ధుడు ఇక్కడ నడిచాడు.

6. అమరావతిలోని పార్శ్వనాథుని ఆలయం జైనమత విస్తరణకి ప్రతీక.

7. 2006 దలైలమా కాలచక్ర పరివర్తనం నిర్వహించాడు.

8. 12, 13 శతాబ్దాలలో శైవమతం బాగా విస్తరించింది.

9. రాజావాసిరెడ్డి వేంకటాద్రినాయుడు వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించాడు. ఇది వైష్ణవమతానికి సాక్షి.

10. తరువాత అమరావతి ఇస్లాం, క్రైస్తవ మతాలకు నిలయమయ్యింది.

ఇలా అన్నిమతాలవారి రాకతో ఆధ్యాత్మిక కేంద్రంగా అమరావతి నేటికీ శోభిస్తోంది.

2. రాజధానిగా వెలుగొందిన అమరావతి గొప్పతనాన్ని విశ్లేషించండి.

జ. 1. అమరావతి నవ్యాంధ్ర రాష్ట్రానికి రాజధాని.

2. భారతప్రధాని నరేంద్రమోదీ 20.10.2015 విజయదశమి నాడు మన నూతన రాజధాని నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

3. అమరావతికి ప్రపంచ కీర్తి తీసుకువస్తానని చంద్రబాబు ప్రతిజ్ఞ చేశారు.

4. ఈ అమరావతియే మన తొలి తెలుగు రాజులైన శాతవాహనులకు రాజధాని.

5. ఇక్ష్వాకులు, పల్లవులు, చాళుక్యులు మొదలైన రాజవంశాలు అమరావతిని బాగా అభివృద్ధి చేశాయి.

6. ఇక్కడ బౌద్ధ, జైన, శైవ, వైష్ణవ, ముస్లిం, క్రైస్తవ మత సంప్రదాయాలు కనిపిస్తాయి.

7. గౌతమ బుద్ధుని పాదస్పర్శతో అమరావతి పవిత్రమైంది.

8. అమరావతి శిల్పాలు ప్రపంచప్రసిద్ధి చెందినవి. శరీరధర్మశాస్త్రాన్ని అనుసరించి ఈ శిల్పాలు చెక్కబడ్డాయి.

9. శ్రీకృష్ణదేవరాయలు అమరలింగేశ్వరుడిని దర్శించి కానుకలు ఇచ్చారు.

10. అమరావతి పేరులోనే చిరాయువును నింపుకున్నది.

ఇంతమంది రాజులు అమరావతిని రాజధానిగా చేసుకొని పరిపాలించారు. అటువంటి గొప్పపేరుగల అమరావతి నేడు మనకు రాజధానికావడం మనకు గర్వకారణం.

3. అమరావతీ నగర అపురూప శిల్పాలే అనడంలో గల ఔచిత్యాన్ని వివరించండి.

జ. 1. అమరావతీ నగర అపురూప శిల్పాలు అని శ్రీ శంకరంబాడి సుందరాచార్యులుగారు అన్నారు.

2. అమరావతి శిల్పాలు శరీరధర్మశాస్త్రాన్ని అనుసరించి చెక్కబడ్డాయి.

3. చిత్రకళలో సాధ్యమయ్యే హావ, భావ ప్రకటనలను మన శిల్పులు అమరావతీ శిల్పాలలో చూపించారు.

4. ఆనందం, విషాదం, కోపం, దయ, ప్రేమ, వీరత్వం. ఆరాధన వంటి భావాలు అమరావతీ శిల్పాలలో కనిపిస్తాయి.

5. ప్రపంచంలో ఇతరదేశాలలో క్రీ.శ.14వ శతాబ్దం నుండి శరీరధర్మశాస్త్రాన్ని బట్టి శిల్పాలు చెక్కబడ్డాయి.

6. అమరావతిలో క్రీ.శ.1వ శతాబ్దానికే శరీర ధర్మశాస్త్రమును అనుసరించి శిల్పాలు చెక్కబడ్డాయి.

7. ఎన్నో అమరావతీ శిల్పాలు కాలగర్భంలో కలసిపోగా కొన్ని దేశవిదేశాల మ్యూజియంలలో భద్రపరచబడ్డాయి.

8. ఫెర్గూసన్ అనే శిల్ప పరిశోధకుడు అమరావతి శిల్పాలు ప్రపంచంలోనే గొప్పశిల్పాలని రుజువులతోసహా నిరూపించాడు.

ఇంతగొప్ప శిల్ప సంపద అమరావతిలో ఉంది. అందుకే అమరావతీ నగర అపురూపశిల్పాలు అని అన్నారు.

## సందర్భవాక్యములు

1. చల్లుడాంధ్రలోకమున నక్షతలు నేడు.

**పరిచయం :** ఈ వాక్యం అమరావతి అనే పాఠంలోనిది

**సందర్భం :** అమరావతి గొప్పతనాన్ని గురించి తెలియజేస్తూ అమరావతిని ఆశీర్వదించమంటున్న సందర్భంలోనిది

**భావం :** ఎందరో రాజులు పరిపాలించారు, ఎందరో కవులు అమరావతిని కీర్తించారు. అలాంటి అమరావతి మన నవ్యాంధ్రకు రాజధానిగా అభివృద్ధి చెందాలని దీని భావము.

2. నాగబు అనే తెలుగుపదం తొలిసారిగా కనిపించింది.

**పరిచయం :** ఈ వాక్యం అమరావతి అనే పాఠంలోనిది

**సందర్భం :** అమరావతి యొక్క చారిత్రక ప్రాధాన్యతను గురించి తెలియజేస్తున్న సందర్భంలోనిది.

**భావం :** అమరావతి ప్రాంతంలో దొరికిన శాసనంలో నాగబు అనే తెలుగుపదం కనిపించింది. ఇదే మొట్టమొదటి సారికనిపించింది. నాగబు అంటే నాగజాతి అని అర్థం.

3. సమస్త జీవులపట్ల దయకలిగి ఉండాలి.

**పరిచయం :** ఈ వాక్యం అమరావతి అనే పాఠంలోనిది

**సందర్భం :** ఒకనాడు అమరావతి కేంద్రంగా జైనమతం బాగా విస్తరించిందని తెలుపుతూ జైనతీర్థంకరుల బోధనలను వివరిస్తున్న సందర్భంలోనిది.

**భావం :** జైనమతస్తులందరూ సమస్త జీవులపట్ల దయకలిగి ఉండాలని జైన తీర్థంకరులు కోరారని దీని భావం

**4. అమరావతి అద్భుతమైన కళలకు కాణాచి.**

**పరిచయం :** ఈ వాక్యం అమరావతి అనే పాఠంలోనిది

**సందర్భం :** అమరావతి శిల్పములయొక్క గొప్పతనాన్ని గురించి తెలియజేస్తున్న సందర్భములోనిది.

**భావం :** అమరావతి శిల్పాలు ప్రపంచ శిల్ప సంపదలోనే చాలా గొప్పవని అటువంటి అద్భుత శిల్పాలకు అమరావతి నిలయమని దీని భావము.

**5. అనాదరణకు గురైన శిల్పసంపద అతడిని ఆకర్షించింది.**

**పరిచయం :** ఈ వాక్యం అమరావతి అనే పాఠంలోనిది

**సందర్భం :** క్రీ.శ.1779 కల్నల్ కాలిన్ మెకంజీ అమరావతిలోని శివారు ప్రాంతంలో ఉన్న దీపాలదిన్నె దగ్గర చెల్లా చెదురుగా పడి ఉన్న శిల్ప సంపదను చూసిన సందర్భంలోనిది.

**భావం :** అద్భుతమైన అమరావతి శిల్పాలు చెల్లాచెదురుగా పడి ఉండడం చూసి వాటిని సంరక్షించమని మెకంజీ బ్రిటిషు ప్రభుత్వాన్ని కోరాడని దీని భావం.

## పర్యాయపదములు

| | | |
|---|---|---|
| 1. కీర్తి | = | యశస్సు, ఖ్యాతి |
| 2. కాణాచి | = | నిలయం, స్థావరం, నెలవు, నివాసం |
| 3. శ్రేణి | = | వరుస, పంక్తి |
| 4. రాజు | = | పాలకుడు, ప్రభువు, భూపాలుడు |
| 5. పురము | = | పట్టణము, నగరము, పురి |
| 6. సందేహము | = | అనుమానము, సంశయము, శంక |
| 7. కానుక | = | బహుమతి, బహుమానము, కానిక |
| 8. గ్రంథము | = | పుస్తకము, కావ్యము, పొత్తము |
| 9. నింగి | = | ఆకాశము, గగనము, నభము |
| 10. ఒట్టు | = | ప్రతిజ్ఞ, ప్రమాణము, ప్రతిన |